క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు పరామర్శ



జనగామ: పట్టణ కేంద్రంలో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. 26వ వార్డుకు చెందిన ఎండీ జహంగీర్ ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే 27వ వార్డుకు చెందిన లగ్గిశెట్టి మంజుల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ జమునలింగయ్య, నాయకులు వెన్నెం వెంకటనర్సింహారెడ్డి, పూసరాజు, ఎండీ రఫీ, కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్, రావెల రవి, తిప్పారపు విజయ్ తదితరులు ఉన్నారు.

చౌడూరులో..

దేవరుప్పుల: మండలంలోని చౌడూరులో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అనంతోజు రాజయ్యతోపాటు అకాల మృతి చెందిన భాషిపాక ఐలయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ముస్క రాజును కాంగ్రెస్ పార్టీ ఘన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు నీల శ్రీధర్ ముదిరాజ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

తల్లిదండ్రుల విగ్రహాల ఆవిష్కరణ



చిల్పూరు: ప్రస్తుత కాలంలో మృతి చెందిన తల్లిదండ్రులు మిగిల్చిన ఆస్తులను తీసుకుని మరిచిపోతున్న వారు ఎందరో ఉన్నారు. కాగా, మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన మధుగాని మల్లమ్మ-వెంకటయ్య ఇటీవల మృతి చెందగా వారి జ్ఞాపకార్థం విగ్రహాలను వ్యవసాయ క్షేత్రంలో కుమారుడు కనుకయ్య-కనకతార ఏర్పాటు చేయించారు. ఆదివారం విగ్రహాలను ఆవిష్కరించి గ్రామంలోని ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జ్యోతి-బిక్కు యాదవ్, ధన్‌రాజ్‌లతో పాటు రంగు రమేష్ ఉన్నారు.

చిగురు ప్రోగ్రాంలో విద్యార్థుల ప్రతిభ



చిల్పూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చిగురు ప్రోగ్రాంలో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఆదివారం వరంగల్ నిట్‌లో చిగురు పోగ్రాం నిర్వహించగా రంగోళి పోటీలో దివ్యశ్రీ, అఖిల టీం మూడో బహుమతి, సైన్స్ ఎగ్జిబిట్‌లో దరువంత్, తరుణ్ టీం మొదటి బహుమతి గెలుపొందినట్లు హెచ్‌ఎం దాసి శ్రవణ్‌కుమార్, గైడ్ టీచర్లు జుబేద, మంజుల తెలిపారు.

ఆధ్యాత్మిక చింతనతో శాంతి సమాజం

దేవరుప్పుల: ఆధ్యాత్మిక చింతనతో శాంతి సమాజం నెలకొనడం అనివార్యమని ప్రచార ప్రతినిధి దేవేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని అప్పిరెడ్డిపల్లెలో త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల పఠన ఆవశ్యకతపై ఇంటింటా ప్రచారం చేశారు.

అనాథలకు బాసటగా నిలుస్తా

దేవరుప్పుల: అనాథలను అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న శరణాలయానికి బాసటగా నిలుస్తానని బీఆర్‌ఎస్ మండల నాయకుడు ఏల సోమసుందర్ అన్నారు. ఆదివారం మండలంలోని సీతారాంపురం అనాథ శరణాలయంలో ఆయన వృద్ధుల మధ్య జన్మదిన వేడకలు నిర్వహించుకున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జనగామ: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రఘునాథపల్లి: కుంకుమ పూజలో..

జనగామ: వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని నగరేశ్వర కన్యకాపరమేశ్వరి సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుద్ధ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, అరుగుల శ్రీనివాస్, బచ్చు రమేష్, యాంసాని శ్రీనివాస్, తడకమల్ల నరసింహారావు, బుస్సా లింగం, పూజారులు ప్రసాద్ శర్మ, నరసింహ ప్రసాద్, ఈశ్వర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. ఎల్‌బీబీసీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లగిశెట్టి భిక్షపతి-బాలమణి దంపతుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజ చేశారు. అనంతరం గోపూజ చేసి పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల పెద్ద ఉపేందర్, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.

జీడికల్‌లో..

లింగాలఘణపురం: మండల ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయంలో వాసవీమాత చిత్రపటానికి కుంకుమ పూజలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ మండల అధ్యక్షుడు దారం అశోక్, ఉపాధ్యక్షుడు శివ రామకృష్ణ, కార్యదర్శి అనంతరాములు, కోశాధికారి బెలిదె శ్రీధర్, రమణ, రమేష్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటండి



మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

కొడకండ్ల: అసెంబ్లీ ఎన్నికల తరహాలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తితో నాయకులు పనిచేసి నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థికి భారీ మేజార్టీని అందించి సత్తా చాటాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోరారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకొంటామని, సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచుదామని, నియోజకవర్గంలో భూకబ్జాలను, అవినీతిని ఎక్కడా సహించబోమని, అలాంటి వారిపై చర్యలు తప్పవని, ప్రణాళిక బద్ధంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు.

పరామర్శ..

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలకేంద్రానికి చెందిన వస్త్ర వ్యాపారి తుమ్మ నర్సయ్య కుటుంబసభ్యులను ఝాన్సీరెడ్డి పరామర్శించి సంతాపం తెలిపారు. సీనియర్ నాయకుడు బొబ్బల రమణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు నసీరుద్దీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, జిల్లా కార్యదర్శి సోమనర్సయ్య, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, అంజయ్య, వనం మోహన్, రమేష్, భిక్షపతి, శ్రీవర్ధ, ఖలీం, యాకేష్, మనోహర్, వీర్యానాయక్ ఉన్నారు.

విరాళం



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామంలోని విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన పోచమ్మ దేవాలయ అభివృద్ధికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ కుల సంఘం వారికి సదరు డబ్బును అందించారు. కార్యక్రమంలో సమ్మక్కసారలమ్మ జాతర కమిటీ చైర్మన్ కోరుకొప్పుల మహేందర్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ చల్లా తిరుపతి, తాటికొండ సంపత్, శ్రీనివాస్, యాదగిరి, విశ్వబ్రాహ్మణ సంఘం బాధ్యులు ఆంజనేయులు, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొంక కనుకయ్యను గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కనుకయ్య ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్‌లను గుర్తించి పదవి అప్పగించిన పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి పార్టీ బలోపేతానికి పాటు పడతామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, నాయకులు పసుల మల్లయ్య, కనుకయ్య, సురేష్, రాములు, రమేష్, వేముల పోచయ్య, పిట్టల బాలరాజు, వెంకటేష్, చొప్పరి సిద్దులు పాల్గొన్నారు.

కళలకు జీవం పోయాలి



సమ్మయ్యను సన్మానిస్తున్న గ్యార నర్సింగరావు

రఘునాథపల్లి: అంతరించిపోతున్న కళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవం పోయాలని మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన సామాజిక వేత్త గ్యార నర్సింగరావు అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య తన స్వగ్రామం అప్పిరెడ్డిపల్లికి ఆదివారం చేరుకోగా సత్కరించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా యక్షగాన కళాకారుడిగా అంచెలంచెలుగా రాణిస్తున్న సమ్మయ్యను పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు ఇచ్చి, రూ 25 వేల ఫించన్ మంజూరు చేయడం హర్షనీయమన్నారు. కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.

సతీష్‌కు జాతీయ సేవారత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న కొలిపాక సతీష్

స్టేషన్‌ఘన్‌పూర్: బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతీ ఏడాది అందించే సేవారత్న నేషనల్ అవార్డు-2024కు ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ వెస్ట్ ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ ఇటీవల ఎంపిక కాగా ఆదివారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. సతీష్ తల్లి సరోజన జ్ఞాపకార్థం, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి, వర్ధంతి సందర్భంగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, కరోనా సమయంలో చేసిన సేవలు, అనాథలు, యాచకులకు చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. బహుజన సాహిత్య అకాడమీ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో బీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, ప్రజాకవి, గాయకుడు మెట్టుపల్లి సురేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ బీఎస్‌ఏ వారు అందించే జాతీయ సేవారత్న అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, అవార్డుతో తన బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. కార్యక్రమంలో బీఎస్‌ఏ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల అధ్యక్షులు గౌతమ్, జంపాల శ్రీనివాస్, సెలక్షన్ కమిటీ అధ్యక్షుడు తాటికంటి ఐలయ్య, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మయ్యతో పాటు బీఎస్‌ఏ కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, అస్సాం, తమిళనాడు, మణిపూర్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్ గ్రామానికి చెందిన సుజాత తండ్రి గుడ్డెటి భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న సుజాత తోటి స్నేహితులు రూ.10 వేల సాయం బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఎండీ అజ్గర్‌పాష, సంపత్, శ్రీను, రాజు, సంపత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ కార్యవర్గం ఎన్నిక



ఎస్సీసెల్ కార్యవర్గం

రఘునాథపల్లి: మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో ఆదివారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆలేటి సాంబరావు, ఎస్సీసెల్ మండల ఇన్‌చార్జ్ జీడికంటి రాజ్‌కుమార్ సమక్షంలో పార్టీ కార్యకర్తలు ఎస్సీసెల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంపల పరుశరాములు, ఉపాధ్యక్షుడిగా నీరటి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి ఎల్లేష్, సలహా సంఘం సభ్యులుగా గంపల రాజయ్య, చింతల ఆంజనేయులు, కొత్తపల్లి చంద్రయ్యలను ఎన్నుకున్నారు. ఎంపీటీసీ తూడి విజయసుదర్శనం, కాంగ్రెస్ నాయకులు తూడి అంజయ్య, కొన్నె యాదగిరి, గంపల అబ్బయ్య, కృష్ణ, రామచంద్రం, ఎల్లయ్య, రాజయ్య, రామయ్య, వీరయ్య, యాదగిరి, హనుమంతరావు, రాములు, భిక్షపతి, శ్రీనివాస్, గోపయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్



ఝాన్సీ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

పాలకుర్తి: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చీమలభాయి తండాలో నిర్వహించిన సేవాలాల్ విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవంలో ఝాన్సీరెడ్డి పాల్గొని గిరిజనులతో ఆడిపాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, అద్దూరి రవీందర్‌రావు, ఎర్రబెల్లి రాఘవరావు, బొబ్బాల రమణ రెడ్డి, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, బైరు భార్గవ్, జలగం కుమార్, భాస్కర్, కిషన్ నాయక్, బికోజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

పాలకుర్తి టౌన్: ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఓం సార్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు గంగు కృష్ణమూర్తి, బైరు బార్గవ్, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, అద్దూరి రవిందర్ రావు, మాజీ ఎంపీపీలు యాకసోమయ్య, కారుపోతుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి కృషి



చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. ఆదివారం మండలంలోని నీర్మాల, నల్లకుంట తండాల్లో మేడారం జాతర పురస్కరించుకొని హనుమాండ్ల ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి సహకారంతో ఇంటింటా మహిళలకు ఉచిత చీరలను వేర్వేరు కార్యక్రమాల్లో పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ మహిళ విభాగం అధ్యక్షురాలు వడ్లకొండ తార ప్రశాంత్, చింతల రవీందర్‌రెడ్డి, శ్రీనునాయక్, సజ్జన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కోతులను తరిమేందుకు.. కొండముచ్చులా..!



చిల్పూరు: మక్క, వరి పంటలకు నష్టం చేస్తున్న కోతులను తరిమేందుకు రైతులు ఎన్నిప్రయత్నాలు చేసినా అవి ఎక్కువవుతున్నాయి. ఒంటరిగా రైతులు పొలాల వద్ద ఉంటే మీదపడి గాయాలు చేస్తున్నాయి. దీంతో మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన రైతు వల్లాల తిరుపతి కొత్తగా కోతులను తరిమేందుకు వేసిన పథకం ఊరటనిస్తోంది. నిత్యం కోతుల బాధను తట్టుకోలేక తిరుపతి మైకును కొనుగోలు చేసి కుక్కలు అరిచినట్లు, పెద్ద పులులు గాండ్రించినట్లుగా రికార్డు చేయించాడు. దాన్ని చేతిలో పట్టుకుని కొండముచ్చు ఆకారంలోని మాస్కును ముఖానికి తొడిగి పొలాల్లో తిరగడంతో కోతులు పారిపోతున్నాయి. దీంతో రైతులు తిరుపతి ఆలోచన బాగుందని అభినందించారు.

ప్రమాదకరంగా బావి



నిడిగొండ వద్ద జాతీయ రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న బావి

రఘునాథపల్లి: హనుమకొండ-హైదరాబాద్ జాతీయ రహదారిలోని నిడిగొండ వద్ద రహదారి పక్కనే ప్రమాదకరంగా బావి పొంచి ఉంది. ఈ బావిని పూడ్చాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జాతీయ రహదారి విస్తరణ సమయంలో అధికారులు బావిని ఎందుకు పూడ్చలేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ఈ బావిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

భూమిని పేదలకు పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న ముకుందరెడ్డి

తరిగొప్పుల: తనకు వారసత్వంగా చెందాల్సిన భూమిని రక్త సంబంధీకులు అక్రమంగా పట్టా చేయించుకున్నారని, అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని, లేదా ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించాలని మండలకేంద్రానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు పింగిళి ముకుందరెడ్డి కోరారు. ఆదివారం తన స్మారక స్తూపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలకేంద్రంలో రెవెన్యూ పరిధి సర్వేనంబర్ 270లో 3 ఎకరాలు భూమి తనకు వారసత్వంగా చెందాల్సి ఉందన్నారు. భార్య, సంతానం లేకపోడంతో అట్టి భూమిని సోదరులు పింగిళి రాజిరెడ్డి, పింగిళి రవీందర్‌రెడ్డి, పింగిళి శ్రీనివాస్‌రెడ్డి గతంలో తన ఇంట్లోకి చొరబడి భూమి హక్కు పత్రాలను దొంగిలించారని తెలిపారు. ఆనాటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై వారసత్వంగా తనకు చెందాల్సిన భూమిని దక్కకుండా చేశారని చెప్పారు. అదేవిధంగా తాను నివాసముంటున్న ఇంటిని సైతం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే సదరు వ్యక్తులపై చర్య తీసుకోవాలని కోరారు. భూమిని వారి నుంచి స్వాధీనం చేసుకొని గ్రామంలోని పేద ప్రజలకు పంపిణీ చేయడానికి, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడాని ప్రభుత్వానికి అప్పగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, దామెర మైఖేల్ పాల్గొన్నారు.

అక్రమ పట్టా రద్దు చేసి.. న్యాయం చేయండి



పత్రాలు చూపిస్తున్న బాధిత రైతులు

రఘునాథపల్లి: దశాబ్దాలుగా తాము సాగు చేసుకుంటున్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, అధికారులు తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధిత రైతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేసిన సంఘటన మండలంలోని గోవర్ధనగిరిలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. గోవర్ధనగిరి గోపాలస్వామి గుట్ట సమీపంలోని 227 సర్వేనెంబర్‌లో ముసిపట్ల ఎల్లయ్యకు 2-0 ఎకరాలు, చిలువేరు రేణుకకు 0-30 గుంటల భూమి ఉంది. అనేక సంవత్సరాలుగా ఈ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గ్రామంలోని కొందరు ఈ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. అంతే కాకుండా రేణుక సాగు చేసిన వరి పంటను ధ్వంసం చేశారని వాపోయారు. తమ భూములు పట్టా ఎలా చేసుకుంటారని ప్రశ్నిస్తే తమనే బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

దుర్గామాతకు పూజలు



పూజలో పాల్గొన్న నాయకులు

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్‌పల్లిలోని దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పలువురు నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గ్రామస్తులు ఆలయం వద్ద నాగవెల్లి కార్యక్రమాన్ని నిర్వహించి జంతు బలులను ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు వ్యవసాయ బావుల వద్దకు వనభోజనాలకు వెళ్లారు. మాజీ సర్పంచ్‌లు పంజాల తారశ్రీధర్‌గౌడ్, గంగం సతీష్‌రెడ్డి, కోనేటి స్వామి,వేముల వెంకట్‌గౌడ్, పర్వతం మధుప్రసాద్, నాయకులు గూడెపు తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

నేడు మార్కండేయ ఆలయంలో..

మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ ఆలయంలో నేడు (సోమవారం) ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మార్కండేయ జయంతి సందర్భంగా స్వామివారికి అభిషేకం, ఉదయం శివపార్వతుల కల్యాణం, మృత్యుంజయ హోమం తదితర పూజా కార్యక్రమాలను అర్చకుడు అర్వపల్లి శ్రీకృష్ణశర్మ నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం అన్నదానం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు



కప్ అందుకుంటున్న పడమటితండా క్రీడాకారులు

దేవరుప్పుల: క్రీడలతో యువతలో స్నేహపూరిత పోటీతత్వం, శారీరక, మానసిక దారుఢ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, సీనియర్ నాయకుడు దామెర అనిల్ అన్నారు. ఆదివారం కోలుకొండలో బుల్స్ కాలనీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాలకుర్తి నియోజక వర్గ స్థాయి క్రికెట్ క్రీడోత్సవాల్లో ఫైనల్ మ్యాచ్‌లో ప్రథమ స్థానం పడమటి తండా(పెద్దతండా)జట్టు, ద్వితీయ బహుమతిని దర్దేపల్లి జట్టు గెలుచుకుంది. ఫైనల్ మ్యాచ్‌ను కృష్ణమూర్తి ప్రారంభించగా విజేతలకు యామగాని నర్సయ్య, గనుపాక అంజయ్య జ్ఞాపకార్థం అందించిన బహుమతులను అనిల్ చేతులమీదుగా అందజేశారు. టోర్నీ నిర్వాహకులు రచ్చ భిక్షపతి, బోనగిరి మురళి,అనంతోజు ఆంజనేయులు, కోతి సతీష్, బీసు అజయ్, గనుపాక నాగరాజు, ప్రదీప్ పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ



తరిగొప్పుల: మండలంలోని బొత్తలపర్రె,బొంతగట్టునాగారం ఏడుపోచమ్మల సమ్మక్క- సారలమ్మ మినీ మేడారం జాతర పోస్టర్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం జనగామలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీటీసీ భూక్య జుంలాల్‌నాయక్, జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ సబావత్ రాజు సమక్షంలో ఆవిష్కరించారు. ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగే జాతరకు రావాలని ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. నాం శ్రీనివాస్, భూక్య రవి,గొలుసుల రామరాజు, నాం బాలయ్య, బోజ్యా, రాహుల్, కందారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.